## గడప గడపలో లక్ష్మి కళ


సి.మల్లవరంలో చెవిరెడ్డి లక్ష్మి

**తిరుపతి రూరల్:** సి.మల్లవరం పంచాయతీలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి లక్ష్మి చేపట్టిన గడప గడపకు ఆత్మీయ పలకరింపు మూడోరోజూ శుక్రవారమూ కొనసాగింది. శ్రావణ మాసం మొదటి శుక్రవారం రోజు తమ గడపలోకి వచ్చిన లక్ష్మికి స్థానిక మహిళలు పెద్ద ఎత్తున ఆత్మీయ స్వాగతం పలికారు. శుక్రవారం సి.మల్లవరం పంచాయతీ సత్తారుబైలు, హరిజనవాడ, గాంధీనగర్ గ్రామాల్లో ఆమె పర్యటించారు. ప్రతి గడపకూ వెళ్లి తన బిడ్డ మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ మొక్కల భారతి, నేతలు మల్లారపు వాసు, వెంకటరమణ, తిమ్మారెడ్డి, సిద్ధారెడ్డి, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.



# నిండైన భక్తికి భగవంతుడే దాసుడు


పాదయాత్ర భక్తుల ధర్మప్రచార వాహనం వద్ద టీటీడీ చైర్మన్ భూమన, జేఈఓ వీరబ్రహ్మం

**చంద్రగిరి:** నిండు మనసుతో పూజించే భక్తులకు భగవంతుడే దాసుడవుతాడని టీటీడీ బోర్డు చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి తెలిపారు. తమిళనాడులోని కృష్ణగిరి జిల్లా గోపసంద్రంలో ఉన్న దక్షిణ తిరుపతి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి తిరుమలకు పాదయాత్రగా వస్తున్న వందలాది మంది భక్తులకు శుక్రవారం శ్రీనివాసమంగాపురంలో ఆయన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి మాట్లాడుతూ భగవంతుని సేవకు పాదయాత్రగా తరలిరావడం మహద్భాగ్యమన్నారు. వీఐపీలు గంటల సమయం దేవుడి ఎదురుగా ఉన్నా శ్రీవారి చూపు సామాన్య భక్తుల మీదే ఉంటుందని చెప్పారు. పూర్వం పురంధరదాసు, వ్యాసరాజయతీశ్వరులు, అన్నమాచార్యులు, శ్రీకృష్ణదేవరాయలు వంటి మహనీయులు భక్తి ప్రపత్తులతో తిరుమల కొండలను కాలినడకన అధిరోహించి శ్రీవారి వైభవాన్ని దశ దిశలా వ్యాప్తి చేశారని వివరించారు. వారి అడుగుజాడల్లో నడిచి ఆ దేవదేవుని కృపకు అందరూ పాత్రులు కావాలని కోరారు. అనంతరం పాదయాత్ర భక్తులతో శ్రీనివాసమంగాపురంలోని శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామివారిని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. వేద పండితులు ఆశీర్వచనం పలుకగా, అధికారులు స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో జేఈఓ వీరబ్రహ్మం, ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ గోపీనాథ్, సూపరింటెండెంట్ చెంగల్రాయులు, అర్జితం ఇన్‌స్పెక్టర్ ధనశేఖర్, దక్షిణ తిరుపతి ఆలయ కమిటీ చైర్మన్ నారాయణ స్వామి పాల్గొన్నారు.

## డిసెంబర్‌కు పనులు పూర్తికావాల్సిందే!

- డెప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి


పనులను పరిశీలిస్తున్న అభినయ్‌రెడ్డి

**తిరుపతి తుడా:** నగరంలో చేపట్టిన మొదటి దశ పనులు సెప్టెంబర్ నాటికి, రెండో దశ పనులు డిసెంబర్ కల్లా పూర్తిచేయాల్సిందేనని నగర డెప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. 35వ డివిజన్ భవాని నగర్- టీటీడీ ఏడీ బిల్డింగ్ రోడ్డు విస్తరణ పనులను శుక్రవారం ఆయన ఇంజినీర్లతో కలిసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ నగర వ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ ఫండ్ నుంచి రూ.80 కోట్ల వ్యయంతో మౌలిక వసతుల కల్పనకు అవసరమైన పనులు చేపట్టామన్నారు. నగరంలోని 50 డివిజన్లో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. పనులన్నీ సెప్టెంబర్ నాటికి పూర్తి చేయాల్సిందేనని ఆదేశించారు. డిసెంబర్ నాటికి నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ పూర్తి చేయాలన్నారు. మున్సిపల్ ఇంజినీర్ వెంకటరామిరెడ్డి, డీఈ గోమతి, 35వ డివిజన్ అధ్యక్షుడు దినేష్ రాయల్, నేతలు చందు, మూలం అశోక్, రాఘవులు నాయుడు, గౌతమ్, మల్లి పాల్గొన్నారు.

## సీనియారిటీకి ప్రాధాన్యత ఇవ్వండి

**తిరుపతి అర్బన్:** ప్రభుత్వ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణలో సీనియారిటీకి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు.

## భావితరాలకు దిక్సూచి తరతరాల తిరుమల


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే భూమన

**తిరుపతి మంగళం:** తరతరాల తిరుమల చరిత్ర పుస్తకం భావితరాలకు ఒక దిక్సూచిగా నిలుస్తుందని తెలిపారు. స్థానిక పద్మావతిపురంలోని ఎమ్మెల్యే నివాసంలో శుక్రవారం సీనియర్ జర్నలిస్టు కుమారమంగళం నేతాజి రచించిన తరతరాల తిరుమల పుస్తకాన్ని తిరుపతి ఎమ్మెల్యే, టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి ఆవిష్కరించారు. విశ్వం విద్యాసంస్థల అధినేత విశ్వనాథరెడ్డి, సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

## రూ.50వేల విరాళం



**చంద్రగిరి:** స్థానిక ద్రౌపదీ సమేత ధర్మరాజుల ఆలయ మహాభారత ఉత్సవ నిర్వహణకు స్థానిక సర్పంచ్ ముదికుప్పం రూప, రామ్మూర్తి దంపతులు రూ.50వేల నగదును విరాళంగా ఆలయ పినపెద్ద విరుపాక్షి శంకర్ రెడ్డికి అందజేశారు.

### విగ్రహానికి రూ.51 వేల విరాళం



**పాకాల :** స్థానిక ఆనందగిరి కొండపై వెలసిన శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రమణ్యస్వామి ఆలయ ఆవరణలో 54 అడుగుల సుబ్రమణ్యస్వామి విగ్రహ నిర్మాణానికి మేజర్ సుబేదార్ కన్నయ్యనాయుడు, జయలక్ష్మి దంపతులు రూ.51,116 విరాళం ఇచ్చారు. ఈ మొత్తాన్ని శుక్రవారం ఆలయ కమిటీ చైర్మన్ మహాసముద్రం పట్టాభిరెడ్డికి అందజేశారు.

## చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆదరించండి


పథకాలను వివరిస్తున్న హర్షిత్‌రెడ్డి

**రామచంద్రాపురం:** రానున్న ఎన్నికల్లో చంద్రగిరి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆదరించి గెలిపించాలని ఎమ్మెల్యే డా.చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు హర్షిత్‌రెడ్డి కోరారు. శుక్రవారం ఎస్‌ఆర్ కమ్మపల్లి, ముప్పాల హరిజనవాడ, ఎస్‌ఆర్ కమ్మపల్లి దళితవాడలో గడప గడపకు మీ హర్షిత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన ప్రతి ఇంటికీ వెళ్లి నవరత్నాల పథకాలను వివరించారు. ప్రజల సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కారం చూపారు. ఎంపీపీ ఏవీ బ్రహ్మానందరెడ్డి, జెడ్పీటీసీ ఢిల్లీ రాణి, ఆర్సీపురం ఇన్‌చార్జి గణపతినాయుడు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీలు చంద్రశేఖర్‌రెడ్డి, మునీంద్రబాబు, రాజేష్, డివిజన్ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, చిట్టిబాబు, సర్పంచులు గణపతిరెడ్డి, హిమాల్‌రెడ్డి, గోవర్ధన్, నేతలు మాజీ ఎంపీపీ దామోదర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, భానుకుమార్‌రెడ్డి, గోపీ చౌదరి, సాయి, మురళి, యశ్వంత్, శేషాద్రిరెడ్డి, భాస్కర్ పాల్గొన్నారు.

## భూమనకు అభినందనల వెల్లువ


భూమనకు అభినందనలు తెలుపుతున్న ఆంథోనిరెడ్డి

**తిరుపతి మంగళం:** టీటీడీ చైర్మన్‌గా నియమితులైన భూమన కరుణాకరరెడ్డిని శుక్రవారం పద్మావతిపురంలోని తన నివాసంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సమీప బంధువు ఎన్ఎం ఆంథోనిరెడ్డి కలిసి పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలిపారు. అలాగే ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి, విశ్వం విద్యాసంస్థల అధినేత విశ్వనాథ్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, రామ్‌నగర్‌కాలనీ అధ్యక్షుడు చంద్రాల్ భూమనకుఅభినందనలు తెలిపారు.

# శ్మశానవాటికలను ఆధునికీకరిస్తాం

- మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరిత


గోవింద ధామంలో పరిశీలిస్తున్న హరిత

**తిరుపతి తుడా:** నగరంలోని శ్మశాన వాటికలను ఆధునికీకరించి ఆహ్లాదకరంగా తీర్చిదిద్దనున్నట్లు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరిత తెలిపారు. స్థానిక కరకంబాడి రోడ్డులోని గోవింద ధామం(దహన వాటిక)ను శుక్రవారం ఉదయం ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, ఆరోగ్యశాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో ఆరు శ్మశాన వాటికలు ఉన్నాయన్నారు. వీటన్నింటినీ ఆధునికీకరించనున్నట్లు చెప్పారు. కమిషనర్ వెంట కార్పొరేటర్లు ఆదం రాధారెడ్డి, బోకం అనిల్ కుమార్, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్‌రెడ్డి, మున్సిపల్ ఇంజినీర్ వెంకట్రామిరెడ్డి, డీఈ విజయకుమార్‌రెడ్డి, సర్వేయర్ దేవానంద్, గోవింద ధామం ప్రతినిధులు ఉన్నారు.

## కార్పొరేటర్ హనుమంత నాయక్ మృతి



**తిరుపతి తుడా:** తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ 24వ డివిజన్ కార్పొరేటర్ హనుమంతు నాయక్ మృతి చెందారు. అనారోగ్యంతో గత కొన్ని రోజులుగా స్విమ్స్‌లో చికిత్స పొందుతున్న ఆయన శుక్రవారం రాత్రి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈనెల 9వ తేదీన సీపీఐ కార్యాలయంలో ప్రముఖ ఉద్యమ గాయకుడు గద్దర్ సంతాప సభ నిర్వహించగా.. గద్దర్ అభిమానిగా సంతాప సభలో పాల్గొని తన గళాన్ని వినిపించారు. ఈ క్రమంలో వేదికపై ఉండగానే హైబీపీ కారణంగా కుర్చీలోనే స్పృహ తప్పి పడిపోయారు. ఈ క్రమంలో అనారోగ్య సమస్య నుండి కోరుకుంటున్నా క్రమంలో స్ట్రోక్ రావడంతో ఆయన మృతి చెందారు. 2021లో జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో వైఎస్‌ఆర్ సీపీ తరఫున 24వ డివిజన్ కార్పొరేటర్‌గా ఘన విజయం సాధించారు. ఆయన మృతిపై టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, మేయర్ శిరీషా, డెప్యూటీ మేయర్లు అభినయ్‌రెడ్డి, ముద్రనారాయణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## చెవిరెడ్డి వివాహ కానుక పంపిణీ


వివాహ కానుక అందజేస్తున్న ఎంపీపీ


చర్చి వీధిలో వివాహ కానుక ఇస్తున్న భాస్కర్‌రెడ్డి

**చంద్రగిరి:** చంద్రగిరి పంచాయతీ ఇందిరమ్మ కాలనీకి చెందిన ప్రశాంత్, పోసినతో పాటు చంద్రగిరి చర్చివీధికి చెందిన ఢిల్లీరాణి, రూప్‌కుమార్‌లకు వివాహం నిశ్చయమైంది. శుక్రవారం ఎంపీపీ హేమేంద్ర కుమార్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు కుప్పిరెడ్డి భాస్కర్‌రెడ్డి నూతన వధూవరులకు ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పంపించిన వివాహ కానుకను అందజేశారు. సర్పంచులు రూప, వెంకటయ్య, ఎంపీటీసీలు బుల్లెట్ చంద్రమౌళిరెడ్డి, మాధవరెడ్డి, వార్డు సభ్యులు రాజా మునీంద్ర, జ్యోతి ప్రసన్న, సచివాలయ కన్వీనర్ ఒడుగు వెంకటేష్, మట్టిరెడ్డి నవీన్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు వేగవంతం


అభివృద్ధి పనులపై సూచనలు ఇస్తున్న డెప్యూటీ మేయర్ ముద్రనారాయణ

**తిరుపతి, తుడ:** స్థానిక కేశవాయనగుంటలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తిచేయాలని డ్యూటీ మేయర్ ముద్రనారాయణ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ ఇంజినీర్లతో కలిసి శుక్రవారం ఆయన తన డివిజన్ పరిధిలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు.

## వినియోగదారుల క్లబ్బుల ఏర్పాటు


**తిరుపతి ఎడ్యుకేషన్:** వినియోగదారుల హక్కులపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, దీని కోసం పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రతి ఉన్నత పాఠశాలల్లో వినియోగదారుల క్లబ్బులను ఏర్పాటుచేయాలని తిరుపతి డీవైఈఓ ఆనందరెడ్డి తెలిపారు. జిల్లా ఆహార, పౌర సరఫరాల శాఖ, విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం తిరుపతిలోని ఓ ప్రైవేటు పాఠశాలలో సోషియల్ టీచర్లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం జరిగింది.

## 21 నుంచి ఉచిత వైద్యశిబిరాలు

**భాకరాపేట :** ఈనెల 21 నుంచి మండలంలో వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు చిన్నగొట్టిగల్లు ఎంపీడీఓ దేవేంద్రబాబు పేర్కొన్నారు. శుక్రవారం మండల కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య పరీక్షల్లో వచ్చిన రిపోర్టులను సంబంధిత వారికి అందజేసి మందులు అందజేయడంతో పాటు, వారి వ్యాధి మేరకు ఆస్పత్రుల్లో చేర్పించేందుకు అవసరమైన ఆస్పత్రులను ఆహ్వానించామన్నారు. 21న చిట్టిచెర్ల, 22న దీన్‌దార్లపల్లె, 23న భాకరాపేట, 24న దిగవూరు, 26న టి.చట్టేవారిపాళెం, 28న నెల్లుట్లవారిపల్లె, 29న తిప్పిరెడ్డిగారిపల్లె, 30 న జంగావాండ్లపల్లె, 31 న రంగన్నగారిగడ్డ, 01 న చిన్నగొట్టిగల్లు సచివాలయాల వద్ద వైద్యులు వచ్చి వైద్య పరీక్షల్లో వచ్చిన రిపోర్టులను పరిశీలించి, మెరుగైన వైద్యం కోసం ఆస్పత్రులకు పంపించే బాధ్యత కూడా ఎమ్మెల్యే చెవిరెడ్డి తీసుకున్నారన్నారు. సూపరింటెండెంట్ మదనమోహనరాజు పాల్గొన్నారు.




## రుచికర వంటకాలే లక్ష్యం


హాజరైన రెస్టారెంట్స్, హోటల్స్ అధినేతలు

**తిరుపతి కల్చరల్:** కల్తీలేని, నాణ్యతతో కూడిన రుచికరమైన వంటకాలను తిరుపతి జిల్లా ప్రజలకు అందించడమే తారా లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ హోటల్స్ అసోసియేషన్స్ ప్రతినిధి చిల్లీస్ రెస్టారెంట్ అధినేత అంజి, తారా కార్యదర్శి వెంకయ్య, సహాయ కార్యదర్శి నితిన్ చక్రవర్తి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ హోటల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెగాలియా హోటల్లో రెండు రోజుల ఫుడ్ సేఫ్టీ శిక్షణ అండ్ సర్టిఫికేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. షరా అండ్ డైమండ్ ట్రైనర్ సలహాదారుడు డాక్టర్ పసుపర్తి జిల్లాని వంద హోటల్స్ అండ్ రెస్టారెంట్స్ అధినేతలు, ప్రతినిధులకు ఆహార భద్రత నిర్వహణ, పరిశుద్ధత పద్ధతులపై కల్తీలేని ఆహార పదార్థాలను ప్రజలకు ఏ విధంగా అందించాలో శిక్షణ కల్పించారు. ప్రభుత్వ ఫుడ్ సేఫ్టీ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ జీవీ.వెంకటేశ్వరరావు, ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు మద్దిలేటి జగదీష్, నర్మదా షీర, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాలకృష్ణారెడ్డి, సింధూర పార్క్, పీఎస్-4, రోబో, మధుర, రాహుల్ సాల్ట్ పెప్పర్ రెస్టారెంట్, మను బైక్ చార్మినార్, గోల్డెన్ బాలాజి, వెంకటాద్రి లోకేష్, కెల్విన్ స్కిల్ పాల్గొన్నారు.